## గోవిందుని ఆశీస్సులకు కేంద్రమంత్రి గడ్కరీ తిరుమల ఆగమనం

తిరుమల,జులై 12ప్రభాతవార్తప్రతినిధి:
జిల్లాలో రెండురోజుల పర్యటన నిమిత్తం బుధవారం సాయంత్రం కేంద్ర రవాణాశాఖామంత్రి నితిన్‌గడ్కరీ కుటుంబంతో కలసి తిరుమలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి గడ్కరీకి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి,వసతికల్పన విభాగం డిప్యూటీ ఇఒ పి.హరీంధ్ర నాథ్, ఓఎస్‌డిరామకృష్ణ పుష్పగు చ్చంతో స్వాగతం పలికారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## ఎగువ మారేడుపల్లెలో
# మహిళ దారుణహత్య

తవణంపల్లె, జూలై 12 ప్రభాతవార్త:
మండలంలోని ఎగువ మారేడు పల్లెలో వివాహిత మహిళ మంగళవారం రాత్రి దారుణ హత్యకు గురైంది. ఇంట్లో ఒంటరిగా వున్న మహిళ ను గుర్తు తెలియని వ్యక్తులు నోట్లో గుడ్డలు కుక్కి గొంతు కోసి హత్య చేసి పరారయ్యారు. ఈవిషయాన్ని స్థానికులు గుర్తిం చి బుధవారం స్థానిక ఉదయం తవణంపల్లె పోలీసులకు సమా చారం అందించారు. సంఘటనకు సంభందించి చిత్తూరు డీఎస్పీ శ్రీనివాసమూర్తి, చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ రవిశంకర్‌రెడ్డిల కథనం మేరకు వివరాలిలావున్నాయి. ఎగువ మారేడుపల్లెకు చెందిన కృష్ణమనాయుడు భార్య అనసూయ(70) గ్రామ నడి బొడ్డున కాపురముంటోంది. భర్త కొంత కాలం క్రితం మృతి చెందగా, ఇద్దరు కుమారులు హైదరాబాద్‌లో, కుమార్తె చిత్తూరులో వుంటున్నారు. ఈనేపథ్యంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి ఒంటరిగా వున్న అనసూయను నోట్లో గుడ్డలు కుక్కి గొంతు కోసి హత్య చేశారు. అలాగే ఇంట్లో అల్మారాలోని వస్తువులను చోరీ చేసినట్లు తెలిపారు. అయితే మృతురాలి ఒంట్లో వున్న ముక్కుపుడక, చెవి కమ్మలు, ఉంగరంను వదిలిపెట్టి వెళ్ళినట్లు తెలిపారు. మహిళ హత్య విషయం తెలిసి వెంటనే స్థానిక ఎస్సై సుధాకర్‌రెడ్డితో కలసి సంఘటనా స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. ఈసందర్భంగా సంఘటనా స్థలం నుండి పోలీసు జాగిలాలు ఉత్తర బ్రాహ్మణపల్లె రోడ్డులోని బుష్‌బోక్ ఫ్యాక్టరీ వరకు ఆగిపోయాయి. అలాగే క్లూస్ టీం ఆధారాలను సేకరించినట్లు డీఎస్పీ తెలిపారు. నిందితుల కోసం గ్రామంలోని సీసీటీవి పుటేజిలను పరిశీలిస్తున్నామని త్వరలో నిందితులను పట్టుకుంటామని తెలిపారు. అయితే మహిళను ఎవరు హత్య చేశారు? ఎందుకు హత్య చేశారు? అనేది దర్యాప్తులో తేలాల్సి వుంది.

హత్యకు గురైన అనసూయ

# గోవిందనామస్మరణలతో మార్మోగిన మెట్లమార్గం

తిరుమల,జులై 12ప్రభాతవార్తప్రతినిధి:
మహానీయులు తిరుమలకొండను కాలినడకన అధిరోహించి, స్వామివారి వైభవాన్ని దశదిశలా వ్యాప్తిచేశారని దాససాహిత్యప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనందతీర్థాచార్యులు, శ్రీనివాసులు తెలిపారు. త్రైమాసిక మెట్లోత్సవంలో భాగంగా బుధవారం వేకువజామున హిందూ ధర్మప్రచారపరిషత్ 3,500మందికిపైగా భజనమండళ్ళు కళాకారులు గోవిందనామస్మరణలతో భజనలు చేసుకుంటూ మెట్లమార్గంలో తిరుమలకు చేరుకున్నారు. వీరందరూ ప్రత్యేక ప్రవేశమార్గంలో వెంకన్న ఆలయంలోనికి చేరుకుని దేవదేవుడిని దర్శించుకున్నారు.

## కాలుష్య నివారణకు
# చర్యలు చేపడుతున్నాం
### - కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

రేణిగుంట, జూలై 12 ప్రభాతవార్త:
దేశ వ్యాప్తంగా కాలుష్యం పెరిగిపోయిందని కాలుష్య నివారణకు చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. తిరుపతి జిల్లా రేణిగుంట మండలం కొత్తపాళెం వద్ద నూతనంగా నిర్మిస్తున్న జాతీయ రహదారి పక్కన ఆజాదీకా అమృతోత్సవ్‌లో భాగంగా దేశ వ్యాప్తంగా జాతీయ రహదారుల పక్కన మొక్కలు నాటే కార్యక్రమానికి బుధవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 300లకుపైగా జాతీయ రహదారుల పక్కన మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందన్నారు. దేశానికి నైతిక విలువలు, ఆర్థిక విధానాలు, పర్యావరణం మూల స్తంభాలన్నారు. వీటిలో పర్యావరణం చాలా ముఖ్యమైనదన్నారు. ధ్వని కాలుష్యం, నీటి కాలుష్యం, గాలి కాలుష్యం విపరీతం పెరిగిపోతున్నాయన్నా రు. పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం ప్రత్యామ్నాయ మార్గాల ఆవశ్యకత ఉందన్నారు. వాము చాలా కాలుష్యం అధికంగా ఉందన్నారు. కాలుష్యాన్ని నివారించడం కోసం మిథైల్, బయో విద్యుత్, విద్యుత్, హైడ్రోజన్ తదితర కాలుష్య రహిత ఇంధనాలను వినియోగంలోకి తీసుకొస్తామన్నారు. ముఖ్యంగా మిథైల్, డీజిల్‌తో పోల్చితే కాలుష్య రహితమే కాకుండా ధర చాలా తక్కువగా అంటే లీటరు 25 రూపాయలు ఉంటుందన్నారు. చెరకు ద్వారా లభించే మొలాసిస్‌తో ఇంధనాన్ని తయారు చేసి కాలుష్య రహిత సమాజానికి నాంది పలుకుతామన్నారు. కాలుష్య రహిత సమాజం కోసం ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి రాజా, తిరుపతి ఎంపీ గురుమూర్తి, శ్రీకాళహస్తిఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శ్రీనివాసులు, రోడ్డు భవనాల శాఖ కార్యదర్శి ప్రద్యుమ్న, కలెక్టర్ వెంకటరమణారెడ్డి, పలువురు రాజకీయ, అధికార ప్రతినిధులు పాల్గొన్నారు.

# చక్కనయ్యా..చందమామా..

**రేపే చంద్రయాన్-3 ప్రయోగం .. - నేటి మధ్యాహ్నం నుంచి షార్‌లో కౌంట్‌డౌన్**
**షార్‌లో కీలక సమావేశాలతో శాస్త్రవేత్తల బిజీ .. - కౌంట్‌డౌన్‌లో ద్రవ, క్రయోజనిక్ ఇంధనాలు నింపే కార్యక్రమం**
**- శ్రీహరికోటలో అడుగడుగునా తనిఖీలు**




తాటిచెట్ల కన్నా పొడవుగా ఎల్‌విఎం3-ఎం4 రాకెట్, రాకెట్ శీర్షభాగంలో అమర్చిన చంద్రయాన్-3 ఉపగ్రహం, చంద్రునిపై దిగి పరిశోధన చేసే రోవర్
చంద్రయాన్-3 ప్రయోగం తర్వాత ముందు భూమిచుట్టూ, ఆ తర్వాత చంద్రుని చుట్టూ పరిభ్రమించే క్రమం

శ్రీహరికోట (తడ), జూలై 12 ప్రభాతవార్త
చక్కనయ్యా.. చందమామా.. అంటూ చంద్రయాన్-3 ఉపగ్రహం చంద్రుని వైపు దూసుకెళ్లే సమయం దగ్గరపడింది. శుక్రవారం మధ్యాహ్నం 2.35 గంటలకు తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. ఇక్కడి సెకండ్ లాంచ్ ప్యాడ్‌పై ఎల్‌విఎం3-ఎం4 రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని అంతరిక్షంలో ప్రవేశపెట్టనున్నారు. ఇందుకు సంబంధించి గురువారం మధ్యాహ్నం 2.35 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభం కానుంది. ఈ కౌంట్‌డౌన్‌లో అన్ని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ వ్యవస్థలను సరిచూసుకొని ఇంధనాన్ని నింపే ప్రక్రియ కొనసాగిస్తారు. ద్రవ ఇంధన దశ, అతిశీతల క్రయో ఇంధన దశను నింపడం ముగించి రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తారు. ఇందుకు సంబంధించి శాస్త్రవేత్తలు షార్‌లో ఎంఆర్‌ఆర్, ఎల్‌ఎబి సమావేశాలు నిర్వహించారు. లాంచ్ రిహార్సల్స్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ ప్రయోగ వీక్షణకు కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి జితేంద్రప్రసాద్‌తో పాటు పలువురు విఐపిలు వస్తున్నట్లు తెలిసింది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇదిలావుంటే ఎల్‌విఎం3-ఎం4 రాకెట్ ప్రయోగానికి సంబంధించి ఇస్రో విడుదల చేసిన వీడియోలో అత్యద్భుత దృశ్యాలు ఉన్నాయి. రైలు పట్టాల వంటి దారిలో రాకెట్ లాంచ్ ప్యాడ్‌కు వెళ్లే సమయాన దూరంగా ఉన్న తాటిచెట్లు కూడా ఈ దృశ్యాలలో కనిపించి కనువిందు చేశాయి. చంద్రయాన్-3లో ప్రయోగించే ల్యాండర్, రోవర్‌లు చంద్రునిపై దిగినప్పుడు జరిగే ప్రక్రియను కూడా ఊహాచిత్రాలలో పొందుపరిచారు. రాకెట్ శీర్షభాగాన చంద్రయాన్-3ని అమర్చిన ప్రదేశాన్ని కూడా గ్రాఫిక్స్‌లో ఉంచారు. మొత్తంమీద రాకెట్ ప్రయోగ సన్నాహాలలో శాస్త్రవేత్తలు తలమునకలై ఉంటే, ఇప్పటికే ప్రసార మాధ్యమాల ద్వారా చంద్రయాన్-3 గురించిన సమాచారం ఎప్పటికప్పుడు దేశ ప్రజలు తెలుసుకుంటూనే ఉన్నారు. శ్రీహరికోటలో ఈ రాకెట్ ప్రయోగానికి సంబంధించి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. అటు సిఐఎస్‌ఎఫ్ దళాలు, ఇటు పోలీసులు పహారాను పెంచారు.

## ఏకాంబరకుప్పం స్టేషన్‌లో
# ఆగనున్న కాచీగూడ ఎక్స్‌ప్రెస్
### న సదరన్ రైల్వేగ్రీన్ సిగ్నల్

నగరి, జూలై 12 ప్రభాతవార్త:
నగరి ప్రజలకు అందుబాటులో ఉన్న ఏకాంబరకుప్పం రైల్వేస్టేషన్‌లో కాచీగూడ ఎక్స్‌ప్రెస్ ఆగాలన్నది నాలుగేళ్లుగా ప్రజల కోరిక. గతంలో ఈ స్టేషన్‌లో ఉన్నస్టాపింగ్‌ను కోవిడ్ సమయంలో కేంద్ర రైల్వే అధికారులు తీసేశారు. దీంతో ఉదయాన్నే చెన్నైకి వెళ్లి వివిధ పనులకు హాజరయ్యే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రైవేటు కంపెనీల్లో షిఫ్టులకు హాజరయ్యే ఉద్యోగులకు, చెన్నైలోని ఆస్పత్రులకు వెళ్లాల్సిన వారు సరైన సమయానికి ట్రైన్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు లోనయ్యారు. కాచీగూడ ట్రైన్‌ను ఏకాంబరకుప్పం స్టేషన్‌లో ఆగేలా చేయాలంటూ మంత్రి రోజాకు విన్నవించుకుంటున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలోఎప్పుడూ ముందుండే మంత్రి రోజా ఈ అంశంలోను తనదైన శైలిలో పట్టు వదలకుండా పోరాడారు. రైల్వే జీఎంకు, డీఆర్‌ఎంకు లేఖలు రాయడంతో పాటు ప్రత్యక్షంగాను వెళ్లి కలసి సమస్యను వివరించారు. ప్రజల నాలుగేళ్ళ వాంఛనఉ నెరవేర్చారు. ఈ నెల 17వ తేదీ ఏకాంబరకుప్పం స్టేషన్‌లో కాచీగూడ ట్రైన్‌ను ఆపనున్నట్లు సోమవారం సదరన్ రైల్వే సీనియర్ డివిజనల్ ఆపరేటింగ్ మేనేజర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఉదయం 4.18కి ఏకాంబరకుప్పం స్టేషన్‌లో ఆగి 4.20కి ఈ ట్రైన్ బయలుదేరుతుంది. ఈ స్టేషన్ నుంచి వెళ్ళడానికి ఈ నెల 23 నుంచి ఆన్‌లైన్ రిజర్వేషన్ కూడా అందుబాటులో ఉంటుందన్నారు.

## చెర్లోపల్లి ఆంజనేయస్వామి గుడిలో చోరి

తిరుపతిరూరల్, జూలై12 ప్రభాతవార్త:
తిరుపతిరూరల్ మండలం చెర్లోపల్లి కూడలి సమీపంలో ఉన్న శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో చోరీ జరిగినట్లు ఆలయ ఇవో రామకృష్ణారెడ్డి తెలిపారు. అగంతకులు గుడిలో కిటికి ఊచలు తొలగించి ఆలయంలోకి ప్రవేశించి రెండు బీరువాలను, రెండు హుండీలను ధ్వంసం చేసి, దాదాపు లక్ష రుపాయాలు చోరీ జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆలయంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను తొలగించి, హార్డ్ డిస్క్‌ను కూడా దొంగిలించినట్లు తెలిపారు. ఆంజనేయ స్వామి ఆలయంలో చోరీని చేధించటానికి క్లూస్ టీమ్, ఫింగర్ ప్రింట్ అధికారులు ఆధారాలు సేకరిస్తున్నారు. ఆలయ ఇవో, చైర్మెన్ ఫిర్యాదు మేరకు ముత్యాలరెడ్డిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## ఉపాధ్యాయుల పనితీరుపై మండిపడ్డ కలెక్టర్

గంగవరం,జూలై 12, ప్రభాతవార్త
కస్తూరిబా పాఠశాలలోని ఉపాధ్యాయులు తమ పనితీరును మార్చుకోకపోతే మిమ్మల్ని మార్చాల్సి వస్తుందంటూ ఉపాధ్యా యులపై జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం మండలంలోని కస్తూరిబా పాఠశాలను,పత్తికొండ గ్రామంలో సచివాలయంను, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని, అంగన్‌వాడి కేంద్రాలను ఆయన ఆకస్మిక తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా స్థానిక కస్తూరిబా పాఠశాలను సందర్శించి మద్యాహ్న భోజన పథకాన్ని పాఠశాల తరగతి గదులను ఆయన పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. జగనన్న విద్యాకానుక పాఠ్య పుస్తకాలు, జగనన్న గోరుముద్ద ద్వారా విద్యార్థులకు మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అంటూ ఆరా తీసారు.మద్యాహ్నభోజన పథకంపై ప్రత్యేక దృష్టి పెట్టి నాణ్యతలో రాజీలేకుండా రుచికరమైన భోజనాన్ని వడ్డించాలని అధికారులను సూచించారు.పదవ తరగతి ఫలితాలపై ఆరా తీయగా ఏ ఒక్క విద్యార్థికి కూడా 500 మార్కులు రాక పోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు.మీ పిల్లలకు ఇలాంటి మార్కులే వస్తాయా అంటూ ఉపాధ్యాయులపై ఆయన మండిపడ్డారు.ఈ సారి 500లకుపైగా ఫలితాలు రాకపోతే మిమ్మల్ని ఇక్కడి నుండి మార్చాల్సి వస్తుందని తీవ్రంగా హెచ్చరించారు.అలాగే విద్యార్థులు కూడా విద్యపై దృష్టి సారించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు.గురుకుల పాఠశాలల్లో అన్ని వసతులు వున్నా మార్కులు రాకపోవడంపై ఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు.విద్యార్థులు నిత్యం రక్తపరీక్షలు చేయించుకుని హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నీరుగట్టి వెంకటరమణ, తహశిల్దారు అమర్‌నాథ్,ఎంపీడీఓ తాజ్‌మస్రూర్,ఎంఈఓ వేణుగోపాల్‌రెడ్డి,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లబ్దిదారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్

# పురాతన కాలం నాటి సంప్రదాయాలపై అంక్షలెందుకు?

శ్రీకాళహస్తి,జూలై 12 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న లోబావిలో భరద్వాజమహాముని తన జపం చేసుకోవటానికి ఇక్కడ కోనేరును ఏర్పాటు చేసుకున్నారు. ఇక్కడ పూజలు చేసుకోవటానికి భరద్వాజే శ్వరాలయంలో శివలింగాన్ని ఏర్పాటు చేసుకున్నారు. యుగాల నుంచి ఈ ప్రాంతంలో పట్టణానికి చెందిన ప్రజలు తమ కుల దేవ తలు మునీశ్వరుడు, చెంచూరి,గుర్రప్ప దేవతలకు మొక్కులు చెల్లించుకునే వారు.అయితే ఇటీవల కాలంలో ఇక్కడ దేవస్తానం పలు ఆంక్షలు విధించింది. అర్థం పర్థం లేని విమర్శలపై వాస్తవికతను పరిగణలోకి తీసుకోవాల్సిన దేవస్థానం అధికారులు 'ఎద్దు ఈనిందంటే గాట్లో కట్టేయ్' అనే చందాన వ్యవహరిస్తున్నారు. ఇక్కడ పరిపాలన నిబంధనల్లేవు. విమర్శలపై వాస్తవికత పరిశీలన లేదు. ఎదో విమర్శవచ్చింది అందరిని ఇబ్బందులు పెడదామనే భావం చోటు చేసుకుంది. అంతేకాక ఇటీవల ఇక్కడ విధులకు నియమిస్తున్న సెక్యూరిటి, హోంగార్డుల హంగామా అధికమైంది. భరద్వాజ తీర్థ పరిసరాలు కైలాసగిరుల సరసన ఉన్నాయి. ఇక్కడ ఆహ్లాదకర వాతావరణం ఉంది. గత ప్రభుత్వ హాయాంలో కేంద్రం నుంచి రూ.5కోట్లు నిధులు సాధించి హరితాభివృద్ధిని అభివృద్ధి చేసారు. ఇక్కడ స్థానికుల ఆహ్లాదానికి పార్కులను అభివృద్ధి చేసారు. ఈ పథకం పూర్తి అయిన తరువాత దేవస్థానం పర్య వేక్షిస్తుంది. అయితే ఇక్కడ తర తరాల నుంచి కుల దేవతలను ఆరా ధించటం మొక్కులు తీర్చుకోవటం పొంగళ్లు పెట్టుకోవటం జరు గుతుంది.కానీ గతంలో ఇక్కడ పని చేసి ఓ ఇఓ ఆలయ పరిస రాలు కాబట్టి జంతు బలులను నిషేధించారు. కానీ పూజలు చేసుకునేందుకు అనుమతించారు.కానీ హరితాభివృద్ధి పథకం కాల పరిమిత పూర్తి కావటంతో ఆ సిబ్బందిని దేవస్థానంకు చేర్చుకున్నారు. నేడు వారిలో ఓ ఉద్యోగి రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్నారనే అసంతృప్తి చోటు చేసుకుంది.



శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలో ఉన్న లోబావి

**ఎంఎల్‌ఏ పిఏ చెప్పినా, చైర్మెన్ ఆదేశించినా . . .**
లోబావిని దేవస్తానం సెక్యూరిటి సామ్రాజ్యంగా అప్పగించారు. ఇక్కడ వారి ఇష్టారాజ్యంగా మారింది ఎవరు డ్యూటీల్లో ఉన్నా వారే ఈ సామ్రాజ్యానికి అధిపతులన్నట్లు వ్యవహరిస్తున్నారు. సంప్రదాయాలు సంస్కృతులకుకూడా తిలోదకాలిస్తున్నారు.సాక్షాత్తు శాసనసభ్యుని పిఏ సూచించినా చివరకు చైర్మెన్ ఆదేశించినా సెక్యూరిటి సిబ్బంది తమకు ' ఆలయ ఇఓ పిఏ' నుంచి ఆదేశాలొ స్తేనే అంటూ మొండికేయటం చైర్మెన్ కలుగ జేసుకొనటంతో అనుమతించటం గమనిస్తే ఇక్కడ ఆ పిఏ నే రాజ్యాంగేతర శక్తిగా మారాడా? అనే విమర్శలు చోటు చేసుకున్నాయి.

**చైర్మెన్‌కు పిర్యాదు**
లోబావిలో సెక్యూరిటి గార్డుల వితండవాదం, వారి ఓవర్‌యాక్షన్‌కు సంబంధించి స్థానికులు పిర్యాదు చేసారు.స్థానిక ఆచారాలు, సంప్రదాయాలకు తిలోదకాలివ్వటానికేనా పాలకులు ఉండేదని నిలదీశారు. స్థానికుల కులదేవతలకు పూజలు చేయించుకొనుటకు, జంతు బలులను చేయవద్దని చైర్మెన్ సూచించారు.అధికారుల తీరుతో పాలకులు ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని చైర్మెన్ అభిప్రాయపడ్డారు.ఫిర్యాదు చేసిన వారిని చైర్మెన్ శాంత పరచారు.

## గణనాధునికి బంగారు వీభూది పట్టీ విరాళం

కాణిపాకం, జూలై 12 ప్రభాతవార్త:
కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారికి ఓ భక్తుడు బుధవారం బంగారు వీభూది పట్టీని విరాళంగా అందజేశారు. కృష్ణాజిల్లా గుడివాడకు చెందిన కె.వెంక టేశ్వరస్వామి అనే భక్తుడు సుమారు 100 గ్రాముల బంగారుతో 4.50 లక్షల రూపా యలు వెచ్చించి ప్రత్యేకంగా తయారు చే యించిన వీభూది పట్టీని స్వామివారికి విరాళంగా అందజేశారు. దాత కుటుంబ సభ్యులతో కలసి వీభూది పట్టీని ఆలయ ఈఓ వెంకటేశుకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్ర దాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ ఎస్వీ.కృష్ణారెడ్డి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాబు, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## రెండవ విడత ఐటిఐ ప్రవేశంకు దరఖాస్తు చేసుకోండి

వెదురుకుప్పం, జూలై 12 ప్రభాతవార్త :

ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో ప్రవేశం కోరువారికి రెండవ విడత దరఖాస్తు చేసుకోవలసినదిగా ఐటిఐ ప్రిన్సిపాల్ భైరవుడు బుధవారం తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణంలోగల ప్రభుత్వ ఐటిఐలో చేరదలచిన అభ్యర్థులకు జూలై 31 వరకు అవకాశం కల్పిచడం జరిగిందన్నారు. చేరదలచిన అభ్యర్థులు ఐటిఐ.యన్ఐసి.ఇన్ వెబ్ సైటు నందు అప్లై చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఆగస్టు 1 ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటలలోపు తమ ఒరి జనల్ సర్టిషికేట్లు వెరిఫికేషన్ చేసుకోవలన్నారు. తరువాత ఆగస్టు 3,4 తేదిలలో ఐటిఐ నందు జరుగు ఇంటర్వ్యూకు అభ్యర్థులు హాజరుకావలని చెప్పారు. ఎటువంటి కాల్ లెటర్స్ పంపబడవన్నారు. ఇతరవివరాలకు9533723022,9492571731,9533394950సెల్నంబర్లుసంప్రదించాలనిచెప్పారు.

## తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదు : మాజీ ఎంపీపీ

వెదురుకుప్పం,జూలై 12 ప్రభాతవార్త :

కొందరు టీడీపీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని మాజీ ఎంపీపీ జ్ఞానకొండా రెడ్డి బుధవారం హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆమె బుధవారం పత్రిక విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ కొందరు స్థానిక టీడీపీ నాయకులు తాము టీడీపీ నుంచి వైఎస్ఆర్సీపీ పార్టీలోకి చేరడం జీర్ణించుకోలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని వారికి తగదన్నారు. నేను గతంలో ఎంపీపీగా పనిచేయడంతో పాటు తెలుగు దేశం పార్టీ బలోపేతంకు కృషి చేయడం జరిగిందన్నారు. గాలి ముద్దుకృష్ణమ నాయుడు నుంచి గుమ్మడి కుతూహలమ్మ, ఆమె తనయుడు హరికిష్ణ వరకు వారి గెలుపు కొరకు పనిచేయడం జరిగిందన్నారు. పార్టీలో క్రియశీలక సభ్యత్వంతో కొనసాగడం జరిగిందన్నారు. కాని కొందరు చోట టీడీపీ నాయకులు పార్టీలో కేవలం తమ ఉనికిని చాటు కోవడం కొరకు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అందజేసిన సంక్షేమ పథకాలు, అమలు తీరుచూసి డిప్యూటీ సీఎం నారాయణస్వామి సమక్షంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో వైసీపీ పార్టీలో చేరడం జరిగిందన్నారు. పెద్ద సంఖ్యలో టీడీపీ సభ్యత్వంకు రాజీనామా చేసి వైసీపీలో చేరడం జరిగిందన్నారు.

## యువగళం పాదయాత్రకు సంఘీభావం

వెదురుకుప్పం, జూలై 12 ప్రభాతవార్త :

తెలుగు దేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ప్రారంభించిన యువగళం పాదయాత్ర రెండు వేల కిలోమీటర్లు పూర్తి కావడంతో గంగాధర నెల్లూరు నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జీ డాక్టర్ థామస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మండల కేంద్రంలోని కూడలిలోగల డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం పూలమాలవేశారు. పెద్ద సంఖ్యలో ర్యాలీ నిర్వహించి దప్పుల దరువులు, బాణా సంచపేల్చి టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువనేత అంకుటిత దీక్షతో పాదయాత్ర నిర్వహిస్తూన్నారని ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. రాష్ట్రంలో సాగుతున్న రాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడి చంద్రబాబు పాలనకు స్వాగతం పలకాలని కోరారు. ప్రజలకు సంక్షేమంతో పాటు రాష్ట్రాభివృద్ధి జరగలంటే చంద్రన్న రావలని గుర్తుచేశారు. మండల పార్టీ అధ్యక్షులు లోకనాధ రెడ్డి, మాజీ జిల్లా కార్యదర్శి మోహన్ మురళి, గంగాధర నెల్లూరు నియోజకవర్గం మీడియా సమన్వకర్త గురసాల కిషన్ చంద్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బలిజల కరప్రతాల పోస్టర్ ఆవిష్కరణ

వెదురుకుప్పం, జూలై 12 ప్రభాతవార్త :

బలిజల ఆహ్వాన కరప్రతాల ఆవిష్కరణ బుధవారం గంగాధర నెల్లూరు నియోజకవర్గం కాపు సంక్షేమ సేన కమిటీ అధ్యక్షులు ప్రసాద్ ఆధ్వర్యంలో మండలంలోని గుండుపల్లెలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 16న కార్వేనగరం మండల కేంద్రంలోని ధర్మరాజుల ఆలయం వద్ద సంక్షేమసేన కార్యవర్గం ప్రమాణ స్వీకరణ మహోత్సవం మరియు పరిచయ సమావేశం జరుగుతుందన్నారు. కావున పెద్ద సంఖ్యలో కాపులు హాజరై కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు. ఈ పోష్టర్ ఆవిష్కరణ స్థానిక యువకులు లోకేష్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండకు సిసి రోడ్డు పనులు ప్రారంభం

**బంగారుపాళ్యం, జులై 12 ప్రభాతవార్త:** స్వయంభు శ్రీ మొగిలీశ్వరాలయానికి అనుబంధంగా వున్న దేవరకొండకు 50 లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులు ప్రారంభం అయ్యాయి. బుధవారం ఈ పనులను రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ ఎంబి కుమార్రాజా, జిల్లా అటవీ శాఖ అధికారి చైతన్యకుమార్రెడ్డిలు భూమి పూజ చేశారు. మొగిలి ఆలయానికి అనుబంధంగా దేవరకొండపై శ్రీ జలకంఠేశ్వరస్వామి వెలసి వున్నారు. కొండపై సుమారు 3 కిమీ మేరకు ఈ సిసి రోడ్డు పనులు చేపట్టినట్లు కుమార్రాజా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ శివన్న, బంగారుపాళ్యం మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, ఉప సర్పంచ్ కామరాజు, మొగిలి సర్పంచ్ మనోహరి చంద్రశేఖర్రెడ్డి, మొగిలివారిపల్లి సర్పంచ్ కాల్వ శ్రీనివాసులు, ఎంపిటిసీ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం హౌసింగ్ డిఇగా వెంకటేశ్వరరావు బాధ్యతలు

**కుప్పం, జూలై 12 ప్రభాతవార్త** కుప్పం డివిజన్ హౌసింగ్ డిఇగా వెంకటేశ్వరరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన కడప జిల్లా నుంచి బదిలీపై వచ్చారు. కుప్పంలో డిఇగా పనిచేస్తున్న గురురాజన్ జిల్లా కేంద్రం చిత్తూరుకు బదిలీ అయ్యారు. ఈసందర్భంగా ఇద్దరు డిఇలను హౌసింగ్ ఎఇలు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కుప్పం ఎఇ అభి, సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## జడ్పీనిధులతో నూతన బోరు ఏర్పాటు

కుప్పంరూరల్, జూలై 12 ప్రభాతవార్త

కుప్పం సమీపంలోని వాల్మీకి కమ్యూనిటీ భవనం వద్ద జడ్పీ నిధులు సుమారు 5లక్షలతో బుధవారం నూతన బోరు ఏర్పాటు పనులకు ఎమ్మెల్సీ భరత్ భూమిపూజ చేసి ప్రారంభించారు. త్వరలోనే భవన నిర్మాణం సైతం పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ నాగభూషణమ్మ సుబ్బరాజు, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి ఈశ్వర్, శాంతిపురం జడ్పీటిసి శ్రీనివాసులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు జనంలో తీసుకెళ్లాలి

**కుప్పం, జూలై 12 ప్రభాతవార్త** కంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివనారాయణ పేర్కొన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కన్వీనర్ శివశంకర్ అధ్వర్యంలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోడీ తొమ్మిదేళ్ల పాలనలో దేశం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోందన్నారు. మోడీ పాలనలో అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎం.రామచంద్రుడు, జిల్లా ప్రధాన కార్యదర్శులు చిట్టిబాబు, రాజసింహ, ఓబిసి జిల్లా అధ్యక్షుడు గురు గణేష్, మండల పార్టీ అధ్యక్షులు వడివేలు, రామచంద్ర, కాశీనాథ్, స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలుసిఎం జగనన్నతోనే సాధ్యం

– ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్

శాంతిపురం, జూలై 12 ప్రభాతవార్త

సంక్షేమ పథకాల అమలు సిఎం జగనన్నతోనే సాధ్యమని ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్ పేర్కొన్నారు. మండలంలోని బోయనపల్లి, సిద్ధావూరులో జరిగిన గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాల్గొన్నారు. పేదలకు వైకాపా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో కలిగిన లబ్దిని వివరించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో కుప్పం ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే కుప్పాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని కోరారు.కార్యక్రమంలో జడ్పీటిసి శ్రీనివాసులు, ఎంపిపి వసుంధర కోదండరెడ్డి, సర్పంచ్ ఎవి జయరాం, జగదీష్, దండపాణి, మురళి పాల్గొన్నారు.

## ఇటు పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దగ్ధం.. అటు పాలాభిషేకం

శాంతిపురం, జూలై 12 ప్రభాతవార్త

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను శాంతిపురంలో మండల కన్వీనర్ దండపాణి అధ్వర్యంలో వాలంటీర్లు దగ్ధం చేశారు. పలమనేరు – కుప్పం జాతీయ రహదారిలో దిష్టిబొమ్మ దగ్ధం అనంతరం పవన్ కళ్యాణ్కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాగా సాయంత్రం దిష్టిబొమ్మ కాల్చిన స్థలంలోనే జనసేన నేతలు పెద్ద ఎత్తున చేరుకుని పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం జరిపారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

కుప్పంరూరల్, జూలై 12 ప్రభాతవార్త

కుటుంబ కలహాలు, జీవితంపై విరక్తి చెంది ఓ వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈసంఘటనకు సంబంధించి కుప్పం రైల్వే హెడ్ కానిస్టేబుల్ నాగరాజు తెలిపిన మేరకు వివరాలిలా.. కుప్పం మోడల్ కాలనీకి చెందిన రవికుమారుడు కాళీ (30) ఫ్లంబర్ పనిచేసేవాడు. ఇతనికి వివాహమై ఆరేళ్లు గడుస్తున్నా సంతానం లేదని తెలిపారు. ఇటీవలి కాలంలో కాళీ మద్యానికి అలవాటు పడ్డాడని ఈ నేపథ్యంలో కుటుంబంలో తగాదాలు ఏర్పడిన నేపథ్యంలో కాళీ చెన్నై – బెంగళూరు రైలు మార్గంలో గుల్లేపల్లి సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పంచనామాకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## నెలాఖరులోగా ఇళ్ళ నిర్మాణాలు చేపట్టకపోతే

పట్టాలు రద్దు చేస్తాం : కలెక్టర్

గంగవరం, జూలై 12, ప్రభాతవార్త :

జగనన్న కాలనీలో ఇళ్ళ నిర్మాణాలు నెలాకరులోపు నిర్మాణాలు చేపట్టకపోతే ఇళ్ళ పట్టాలను రద్దు చేస్తామంటూ జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ హెచ్చరించారు.బుధవారం మండల కేంద్రంలోని డ్రైవర్స్ కాలనీ సమీపంలోని జగనన్న కాలనీ లే అవుట్ను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా లబ్ది దారులతో ఆయన మాట్లాడుతూ గంగవరం సవాలయం3 పరిధిలో 108 ఇళ్ళను మంజూరు చేస్తే కేవలం ఇప్పటివరకు 52 ఇళ్ళ నిర్మాణాలు మాత్రమే చేపట్టారని,నెలాఖరులోగా ఇళ్ళనిర్మాణాలు చేపట్టకపోతే ఇళ్ళ పట్టాలను రద్దు చేయడంతో పాటు మంజూరైన నిధులను కూడా లబ్ది దారులు వెనక్కు చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు.స్థానిక అధికారులు జగనన్న కాలనీపై దృష్టిపెట్టి ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం చేయాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా లబ్దిదారులు కాలనీలో రహదారులు, త్రాగునీరు,కాలువలు,విద్యుత్లైన్లు ఏర్పాటు చేయాలని కోరడంతో ముందుగా ఇళ్ళ నిర్మాణాలు చేపడితేనే అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నీరుగట్టి వెంకటరమణ, తహశిల్దారు అమర్నాథ్,ఎంపీడీఓ తాజ్ముస్రూర్,ఎంఈఓ వేణుగోపాల్రెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోసంరక్షణ ట్రస్ట్కు రూ.1.50 లక్షలు విరాళం

కాణిపాకం, జూలై 12 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శ్రీసిద్ధి వినాయక గోసంరక్షణ ట్రస్ట్కు ఓ భక్తుడు బుధవారం 1.50 లక్షల రూపాయలను విరాళంగా అందించారు. ఈమేరకు హైదరాబాద్ మణికొండకు చెందిన గోపరాజు శ్రీరామమూర్తి అనే భక్తుడు 1,50,696 రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమొతాన్ని దాత కుటుంబసభ్యులతో కలసి టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్కు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ,ప్రసాదాలను అందజేశారు.దాత కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐరాలలో పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దగ్ధం

ఐరాల, జూలై 12 ప్రభాతవార్త:

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వాలంటీర్లు వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రం ఐరాలలో మండలంలోని వాలంటీర్లు నిరసన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలోని వాలంటీర్లు ఎంపీడీఓ కారా్యలయం నుండి ఐరాల జెండామాను వరకు నిరసన ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈసందర్భంగా పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈమేరకు పలువురు వాలంటీర్లు మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండు చేశారు. అనంతరం ఐరాల పోలీస్ స్టేషన్లో పవన్కళ్యాణ్పై ఫిర్యాదు చేశారు. ఈకార్యక్రమంలో మండలంలోని వాలంటీర్లు పాల్గొన్నారు.

## జనసేన నేతలచే పవన్ చిత్రపటానికి పాలాభిషేకం

కుప్పం , జూలై 12 ప్రభాతవార్త

జనసేన అధినేత పవన్ కళ్యాణ చిత్రపటానికి బుధవారం కుప్పంలో జనసేన నేత డా॥ నరేష్ అధ్వర్యంలో కార్యకర్తలు, నేతలు పాలాభిషేకం నిర్వహించారు. అలాగే దిష్టి తీశారు. ఈసందర్భంగా నరేష్ మాట్లాడుతూ వాలంటీర్ల ముసుగులో అధికార పార్టీ నేతలు పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మలను దగ్ధం చేయించడం భావ్యం కాదన్నారు. వాలంటీర్ల భవిష్యత్తు ,వారికి జరుగుతున్న అన్యాయం గురించి పవన్ మాట్లాడితే దాన్ని వక్రీకరించి జనసేనానిపై వాలంటీర్లను రెచ్చగొట్టడం భావ్యం కాదన్నారు. అధికార పార్టీ నేతలు ఈ తరహా ధోరణులు మానుకోవాలని హితువు పలికారు. కార్యక్రమంలో జనసేన గుడుపల్లె అధ్యక్షుడు అమీర్, పాండు, స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## దుగ్గరాజపట్నంలో జగనన్న సురక్ష

వాకాడు, జులై 12, ప్రభాతవార్త

వాకాడు మండలం దుగ్గరాజపట్నం గ్రామంలోని వైకాపా సీనియర్ నాయకుడు, వాకాడు సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా జగనన్న సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఈ పథకం ముఖ్య ఉద్దేశం పేద బడుగ బలహీన వర్గాలకు 11 రకాల సర్టిఫికేట్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దుగరాజాపట్నంకు కోట్లాది రూపాయిలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. త్వరలో ఎంపి ద్వారా ట్యాంకు ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. ఎన్నో ఏళ్లకు ఎదురుచూస్తున్న బ్యారేజ్ నుండి సప్లై చానల్ కాలువ పనులు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రావణి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు దువ్వూరు విజయ్ భాస్కర్ రెడ్డి, మహేంద్ర, తహశీల్దార్ నరసింహారావు, తహశీల్దార్ సారంగపాణి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సెల్వరాజ్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓటర్ లిస్ట్ అబ్జెక్షన్పై నాయకులతో సమావేశం

వాకాడు, జులై 12, ప్రభాతవార్త

మండలంలోని పార్టీలకు అతీతంగా ఆయా నాయకు లతో మంగళవారం తహశీల్దార్ నరసింహారావు ఓటర్ టిస్ట్ అబ్జెక్షన్ పై కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులతో తహశీల్దార్ మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని పంచాయితీ గ్రామాలలో ఓటర్లు జాబితాలో మార్పులు చేర్పులు పై మాట్లాడారు. గ్రామాలలో చనిపోయిన పేర్లను గుర్తించి ఓటర్ జాబితా నుండి తొలగించాలని సూచించారు. పలుచోట్ల ఒక్క పేరు రెండు సార్లు చూపించిన వెంటనే గుర్తించి తీసివేయాలన్నారు. పక్కాగా ఓటర్ జాబితా చేసేందుకు నాయకులందరూ సహకరించాలని కోరారు. మండలంలోని 18 సంవత్సరాలు దాటిన స్త్రీ పురుషులు అందరూ ఆయా బిఎల్వోలు చేత పేరును నమోదు చేసుకుని ఓటర్ జాబితాలో పేరును ఎక్కించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సారంగపాణి, ఆర్ఐ సెల్వరాజ్, నాయకులు కోటిరెడ్డి, వల్లి ప్రసాద్, దయాకర్ తదితరులు ఉన్నారు.

## పవన్ కల్యాణ్పై పోలీసులకు ఫిర్యాదు

దొరవారిసత్రం, జూలై 12 ప్రభాతవార్త

వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ను అరెస్టు చేయాలంటూ బుధవారం వలంటీర్లు దొరవారిసత్రం పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేశారు. దొరవారిసత్రం పరిధిలో పనిచేస్తున్న వలంటీర్లు పోలీసుస్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. పవన్ కల్యాణ్ వలంటీర్ల సేవలను గుర్తించకుండా ఇష్టానుసారంగా మాట్లాడి మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మతిస్థిమితం లేనట్లుగా నోటికొచ్చినట్లు మాట్లాడుతున్న పవన్ కల్యాణ్ను వెంటనే అరెస్టు చేయాలని పోలీసుస్టేషన్లో వలంటీర్లు ఫిర్యాదు చేశారు.

# జగనన్న సురక్షతో అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కోట, జూలై 12 ప్రభాతవార్త

జగనన్న సురక్షతో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యమని గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు అన్నారు. బుధవారం కోట మండలం తిన్నెలపూడి, ఊనుగుంటపాలెం గ్రామాల్లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హత ఉండి ఎవరికైనా ప్రభుత్వ పథకాలు అందకపోతే అటువంటి వారు దరఖాస్తులు చేసుకుంటే వారందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 11 రకాల ఉచిత సేవలను పొందవచ్చని చెప్పారు. జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ వలంటీర్లపై చేసిన వ్యాఖ్యలు బాధాకరమన్నారు. పొత్తులతో సంబంధం లేకుండా పవన్ కల్యాణ్ సింగిల్గా పోటీ చేయగలడా అని సవాల్ విసిరారు. తిన్నెలపూడిలో 400 సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

### – గూడూరు ఎమ్మెల్యే వరప్రసాదరావు

ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పద్మావతి, సర్పంచ్ శ్రీదేవి, జెసిఎస్ కన్వీనర్ సుధారెడ్డి, మండల కన్వీనర్ పలగాటి సంపత్కుమార్రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి, తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గం మైనార్టీ సెల్ నాయకులు మొబిన్బాషా తదితరులు పాల్గొన్నారు.

ఊనుగుంటపాలెంలో... ఊనుగుంటపాలెంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిపి దాసరి అంజమ్మ, జడ్పిటిసి దాసరి కోటయ్య, ఎంపిడిఓ మారెళ్ల భవాని, పంచాయతీ కార్యదర్శి రాఘవయ్య, సర్పంచ్ చెముడుగుంట చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

– మున్సిపల్ చైర్పర్సన్ కటకం దీపిక

నాయుడుపేట, జూలై 12 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్రెడ్డి జగనన్న సురక్ష పథ కాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక అన్నారు. నాయుడుపేట మున్సిపల్ పరిధిలోని గరిడివీధి, శంకరాపురం సచివాలయాలలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ కటకం దీపిక, కమిషనర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కటకం దీపిక మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారికి అవసరమైన వివిధ రకాల సర్టిఫికెట్లను జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. 11 రకాల సర్టిఫికెట్లను జగనన్న సురక్ష కార్యక్రమంలో అందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట తహశీల్దార్ ఎం.రాజేంద్రప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ కరీంబాయి చెంచయ్య, వలంటీర్లు, గృహ సారథులు, పలువురు వైసీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేట ఎంఇఓగా శ్రీనివాసులురెడ్డి

సూళ్లూరుపేట, జూలై 12 ప్రభాతవార్త

సూళ్లూరుపేట ఎంఇఓ-1గా కాపులూరు శ్రీనివాసులురెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా ఉన్న శ్రీనివాసులురెడ్డిని ఎఫ్ఎసి కింద మండల విద్యాశాఖ అధికారి-1కి బాధ్యతలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎంఆర్సి కార్యాలయంలో ఆయన బాధ్యతలు తీసుకోగా, ఎంఇఓ-2 ఎన్.శీనయ్య బాధ్యతలు అందజేశారు.

## పవన్ కళ్యాణ్ వాఖ్యలకు నిరసనగా వాలంటీర్లు ధర్నా

పాలసముద్రం, జులై 12 ప్రభాతవార్త:

జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్కళ్యాణ్ గ్రామ వాలంటీర్లపై చేసిన అనుచిత వాఖ్యలను నిరసిస్తూ బుధవారం పాలసముద్రం మండలం రాచపాళ్యం బస్స్టాప్ వద్ద ధర్నా నిర్వహించారు. పవన్ కళ్యాణ్ ఏలూరులో నిర్వహించిన సభలో నిస్వార్థంగా విధులు నిర్వహిస్తున్న వాలంటీర్లపై అనుచిత వాఖ్యలు చేయడం బాధకరమన్నారు. అనంతరం వాలంటీర్లు పవన్ కళ్యాన్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి ఎస్ఐ ప్రసాద్కు ఫిర్యాదు చేశారు.

## అమ్మా.. సంక్షేమ పథకాలు అందుతున్నాయా

– వేనాడు గడప గడపలో ఎమ్మెల్యే సంజీవయ్య

తడ, జూలై 12 ప్రభాతవార్త

అమ్మా మీకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా. అందకపోతే చెప్పండమ్మా అంటూ సూళ్లూరుపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యుడు కిలివేటి సంజీవయ్య మహిళలతో అన్నారు. బుధవారం తడ మండలం వేనాడు దీవిలో గడప గడపకు మన ప్రభుత్వంలో ఆయన పాల్గొన్నారు. వేనాడు దీవికి వేసిన రోడ్డులో వైసీపీ నాయకులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆ తర్వాత ప్రధాన గ్రామంలో పర్యటించి ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. గత నాలుగేళ్లుగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ బుక్లెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## గ్రామదేవత పోలేరమ్మ ఆలయ హుండీ లెక్కింపు

నాయుడుపేట, జూలై 12 ప్రభాతవార్త

నాయుడుపేట పట్టణంలోని గడియారం సెంటర్ వద్ద వెలసి ఉన

## పొయ్య గ్రామంలో పాలసేకరణ ఘనత వైకాపాదే..పవిత్రారెడ్డి

తొట్టంబేడు, జూలై 12 ప్రభాతవార్త

పొయ్య గ్రామంలో పాడిరైతుల నుంచి పాలసేకరణ ఘనత ఒక్క వైకాపా ప్రభుత్వానిదే అని ఎంఎల్ఏ తనయ బియ్యపుపవిత్రారెడ్డి అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని పొయ్య, పెద్దకన్నలి గ్రామాల్లో పర్యటించారు. ఈసందర్భంగా తొలుత పొయ్య సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. పవిత్రారెడ్డికి ఎంపిపి ఉన్నంనిర్మలవాసుదేవనాయుడు, వైకాపా సీనియర్ నాయకులు ఉన్నం వాసుదేవనాయుడు, వైస్ ఎంపిపి కన్నలిమల్లిక, తహశీల్దార్ సుధీర్‌రెడ్డిలు స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సభలో పవిత్రారెడ్డి మాట్లాడుతూ 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని వాలంటీర్లు ప్రతి ఇంటికి తిరిగి లబ్దిదారులను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైకాపా సీనియర్ నాయకులు ఉన్నంవాసుదేవనాయుడు మాట్లాడుతూ 30ఏళ్ళుగా తమ గ్రామంలో పాలసరఫరా లేదని తెలియజేయగానే వెంటనే స్పందించి గ్రామంలో పాలసేకరణ కేంద్రం ఏర్పాటు చేశారని తెలిపారు. అంతేకాకుండా సుమారు రూ.6కోట్లు వ్యయంతో సింగమాల, పొయ్య, కొమ్మనగుంట గ్రామాలను కలుపుతూ లింకు రోడ్డును వేయడం జరిగిందన్నారు. అనంతరం లబ్దిదారులకు ధృవీకరణ పత్రాలును అందించారు. కార్యక్రమంలో తొట్టంబేడు ఎంపిపి ఉన్నం నిర్మలవాసుదేవనాయుడు, సర్పంచ్ సక్కుబాయమ్మ, మాధవి, వీరభద్ర, మోహన్, సునీత, ప్రకాష్, నాగేంద్ర, శంకరయ్య, కొన్నలిరమేష్, రాఘవులు, సుబ్రమణ్యంనాయుడు, సుబ్రమణ్యంయాదవ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సిపాయి భరోసా

ఏర్పేడు(శ్రీకాళహస్తిరూరల్),జూలై 12 ప్రభాతవార్త

మండలంలోని దుర్గిపేరి గ్రామంలో ఇటీవల దొడ్డి రవి అనే వైకాపా నాయకుడు మృతి చెందారు. ఆయన కుటుంబానికి పెద్ద దిక్కు అని ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యంకు సమాచారం అందించారు. స్పందించిన ఆయన వెంటనే ఆ కుటుంబానికి సహాయ సహకారాలు అందించాలని తన సహాచరుడు డాక్టర్ బాబుకు సూచించారు. బుధవారం 'సిపాయిభరోసా'కార్యక్రమాల్లో ఆ కుటుంబానికి 40 రకాల నిత్యావసర సరకులను అందించుటకు హాజరయ్యారు.దొడ్డి రవి కుమార్ హఠాన్మరణం చెందారు.సహాయాన్ని ఆతని తండ్రి మునిరామయ్యకు అందించారు.ఈ కార్యక్రమాల్లో డాక్టర్ బాబు,ఏర్పేడు మండల వైకాపా నాయకులు గాది దశరథరామిరెడ్డి గాది మునిరెడ్డి, గాది మునిచంద్రారెడ్డిలు హాజరయ్యారు.

## సంక్షేమానికే జాతరలు

శ్రీకాళహస్తిరూరల్,జూలై 12 ప్రభాతవార్త

గ్రామ దేవతలను సంతృప్తి పరిస్తేనే గ్రామాలు సుభిక్షంగా ఉంటాయని శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. శ్రీకాళహస్తి మండలంలోని జగ్గరాజుపల్లిలో పోలేరమ్మ జాతరకు ఆయన అతిధిగా హాజరయ్యారు. గ్రామంలో జాతరను నిర్వాహకులు వైభవంగా చేపట్టారు. పట్టణాల్లోని అమ్మవార్ల అలంకారాలతో పోటీ పడి విశేష పుష్పాలంకరణ చేపట్టారు. సప్పరాలను తీర్చి దిద్దారు. అమ్మవారి ఉత్సవ విగ్రహం ముందు నిజరూప ముగ్గు వేసి మైలు పూజలు జరిపారు. బలి పూజలను నిర్వహించారు.అంజూరు తారక శ్రీనివాసులు పోలేరమ్మను దర్శించుకొని పూజలు జరిపారు. గ్రామస్తులు ఆయనకు ఘనస్వాగతం ఏర్పాటు చేసారు. సత్కరించారు. తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిటిసి కృష్ణయ్య, మాజీ ఎంపిటిసి ఈశ్వరయ్య, సర్పంచ్ ఎస్‌కె సాగిరాబీ, ఉప సర్పంచ్ గురవయ్య, లక్ష్మీ, మాజీ సర్పంచ్ వెంకటాచలం, చిన్నరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో బీమా రీజినల్ మేనేజర్

శ్రీకాళహస్తి,జూలై 12 ప్రభాతవార్త

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతిగాంచిన శ్రీకాళహస్తీశ్వరుని సేవలో నిత్యం అతిధులు హాజరై పూజలు జరుపుకుంటున్నారు.ఈ నేపథ్యం లో బుధవారం జీవిత బీమా రీజినల్ మేనేజర్ రమేష్‌బాబు కుటుం బసభ్యులతో కలసి వాయులింగేశ్వరుని దర్శనానికి వచ్చారు.వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వేదపండితులతో స్వాగతం పలికారు.స్వామి అమ్మవార్ల అంతరాల య దర్శనం తరువాత మృత్యుంజయ ఆలయం వద్ద వారికి వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. చైర్మెన్ శ్రీనివాసులు స్వామి అమ్మవార్ల శేషస్త్రాలను అందించారు.శ్రీకాళహస్తి బ్రాంచికి చెందినధామస్,లిక్కిచూల్,వెంకటేశ్వర్లు,వెంకటముని,రవిచంద్రన్,వైసివెంకటయ్య పాల్గొన్నారు.

## పచ్చని మొక్కలే పర్యావరణానికి రక్షణ..ఆర్డీవో

శ్రీకాళహస్తి, జూలై 12 ప్రభాతవార్త

ఆజాదికా అమృత్ మహోత్సవంను పురస్కరించుకుని రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని జాతీయ రహదారిపై కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ నిర్వహించిన సామూహిక మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకాళహస్తి, తిరుపతి, తిరుచానూరు నుంచి 200మంది భారత్‌స్కౌట్స్ అండ్ గైడ్స్‌లు పాల్గొని మొక్కలు నాటారు. దేశ వ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్డీవో రామారావు పాల్గొని మొక్కలు నాటి నీళ్ళుపోశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని సంరక్షించాలంటే మొక్కలు నాటి సంరక్షణ చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర స్కౌట్స్ రాష్ట్ర కార్యనిర్వాహక కమిషనర్ కోటేశ్వరరావు, స్కౌట్ మాస్టర్లు వెంకటేశు, అజారుద్దీన్, సుబ్బు, వెంకీ, లీడర్లు మహేంద్ర, విద్య, మణికంఠ, గైడ్ కెప్టెన్లు సావిత్రి, సులోచన, స్కౌట్స్ అండ్ గైడ్స్‌లు పాల్గొన్నారు.

## సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

నగరి, జూలై 12 ప్రభాతవార్త:

మున్సిపల్ పరిధి ఇందిరానగర్ పరిధిలోని రామ్‌నగర్, ఏబీలలో గడప గడపకు నిధులు రూ.10 లక్షల వ్యయంతో సిమెంటు రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి మంత్రి రోజా సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి భూమిపూజ చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వార్డులో నిర్వహించే సమయంలో స్థానికులు రోడ్డు, డ్రైనేజీ సమస్యను మంత్రి దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన ఆమె గడప గడపకు నిధుల ద్వారా రూ.10 లక్షలు రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి మంజూరు చేయించారు. బుధవారం నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. అలాగే మున్సిపల్ పరిధిలోని కీళపట్టులో గడప గడపకు నిధులు రూ.4.5 లక్షల వ్యయంతో సిమెంటు రోడ్డును నిర్మిస్తున్నారు. నిర్మా ణ పనులను బుధవారం కమిషనర్ పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నీలమేఘం, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, వైస్‌చైర్మన్ బాలన్, కౌన్సిలర్లు భారతి, బిలాల్, మున్సిపల్ సచి వాలయ కన్వీనర్ దయానిధి, కో-ఆప్షన్ సభ్యులు బిలాల్, ఎల్లప్పరెడ్డి, నాయకులు బైలాబ్దీన్, రమేష్‌రెడ్డి, సలీం,డీఈనరేష్, నాయకులు చంద్రారెడ్డి, యాకోబు, రాజముత్తు, ఏఈ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన బిజేపి జిల్లా అధ్యక్షుడు

తిరుపతి కలెక్టరేట్, జులై 12, ప్రభాతవార్త

రెండు రోజుల పర్యటన నిమిత్తం తిరుపతికి విచ్చేసిన కేంద్ర ఉపరిత రవాణా శాఖ మంత్రి నితిన్ గత్కరిని రేణిగుంట విమానాశ్ర యంలో బుధవారం సాయంత్రం కలిసి గౌరవంగా ఆహ్వానించి దుశాలువాతో జిల్లా బిజేపి అధ్యక్షుడు ఎస్. దయాకర్ రెడ్డి, బిజేపి నాయకులు దుశాలువాతో సత్కరించారు. అనంతరం కేంద్ర మంత్రి నితిన్ గత్కరికి వినతి పత్రం సమర్పిస్తూ జిల్లాలోని జాతీయ రహదారులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. స్పందించిన మంత్రి పనులను వేగవంతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## శాఫ్ మాజీ ఛైర్మన్ పిఆర్‌మోహన్‌కు నివాళులు

.శ్రీకాళహస్తి, జూలై 12 ప్రభాతవార్తశాఫ్ మాజీ ఛైర్మన్, దివంగత తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు పిఆర్.మోహన్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆయన నివాసంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర సాంస్కృతిక కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరుసుబ్రమణ్యం(బుజ్జి), యువత నాయకుడు వంకాయల సిద్దులయ్యలు కలసి స్వర్గీయ పిఆర్. మోహన్ నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. స్వర్గీయ పిఆర్‌మోహన్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## పోలీసు ఉన్నతాధికారులు న్యాయం చేయండి సారూ..

శ్రీకాళహస్తి, జూలై 12 ప్రభాతవార్త

సమీప బంధువుల దాడిలో గాయపడి మతిస్థిమితం కోల్పోయిన తన భర్తకు పోలీసులు చట్టపరంగా న్యాయం చేయాలంటూ శ్రీకాళహస్తి మండలం అరవకొత్తూరు గ్రామానికి చెందిన సుభాషిణి మీడియా ఎదుటవేదుకుంది. బుధవారం శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో బాదితురాలు సుభాషిణి మాట్లాడుతూ తన భర్త మోహన్‌రెడ్డికి సమీప బంధువులు హేమసుందర్‌రెడ్డి కుటుంబానికి గత 16సంవత్సరాలుగా ఆస్తి తగాదాలు ఉన్నాయని తెలిపారు. ఈక్రమంలో మే 11వ తేదీన వీధిలో వెళ్తున్న తన భర్తపై హేమసుంధర్‌రెడ్డి, వారి కుటుంబసభ్యులు మారణాయుదాలతో దాడిచేసి తీవ్రంగా గాయపరిచారని వాపోయారు. ఈదాడిలో తన భర్త తలకు తీవ్ర గాయమై మతిస్థిమితం లేని వ్యక్తిగా మారాడని ఆవేదన వ్యక్తం చేసింది. ఈవిషయమై రూరల్ పోలీసులకు పిర్యాదుచేరగా ఇరువర్గాలపై తగాదా కేసులు పెట్టి చేతులు దులుపుకున్నారని పేర్కొంది. తన భర్తపై దాడిచేసిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నా పట్టించుకోవడం లేదని వాపోయారు. పోలీసు ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని బాధితురాలు కోరింది.

## జగనన్న సురక్ష పేద ప్రజల రక్ష

నగరి, జూలై 12 ప్రభాతవార్త:

నగరి మున్సిపాలిటీ ఇందిరానగర్ సచివాలయ పరిధిలో బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి రోజా సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ జగనన్న సురక్ష పేద ప్రజల రక్ష అనఇ తెలియజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి కొంత మంది అభివృద్ధి చెందిన వాళ్లు ఈ ఉచితాలు ఏంటి ప్రశ్నిస్తున్నారు. కానీ మన నగరి నియోజకవర్గంలో నా పర్యటనలో భాగంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాలనీలోనే కాకుండా పేద ఓసీలు ఉన్న ప్రాంతాల్లో కూడా నేను తిరిగినప్పుడు ఈ సంక్షేమ పథకాలు లేకుండా పోతే వీళ్ళపరిస్థితి ఏంటి ఆలోచన కలిగింది. జగనన్న నవరత్నాలతో పాటు ఈ రోజు ఎన్నో పథకాలు కాకుండా ప్రజల ఆకాంక్షల మేరకు అవసరాల మేరకు ఆయన అందిస్తున్న సంక్షేమ పథకాలు, బీసీ, ఎస్టీ, ఎస్సీలకు జీవనాధారంగా మారిందన్నారు. ఇందిరానగర్ పరిధిలోని వార్డుల్లో బీజేపీ నిధుల ద్వారా అక్షరాల పది లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంటు రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి కార్యక్రమంలోపాల్గొన్నారు. కార్యక్రమంలో నగరి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు, కమిషనర్, డీఈ, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ మెంబర్లు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

## కేబీఆర్ పురంలో మామిడి రైతులకు అవగాహన సదస్సు

పుత్తూరురూరల్, జూలై 12 ప్రభాతవార్త: పుత్తూరు మండలం కేబీఆర్ పురంలో కోరమాండల్ గ్రోమోర్ ఎరువులు కంపెనీ ఆధ్వర్యంలో మామిడి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మామిడి తోటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాడవలసిన మందులు, మామిడికాయలు కోసే మామిడి కోత సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం మామిడి కాయలు నాణ్యత తగ్గిపోయి ధర పతనమైపోయిందని, పతనమైన కారణంగా రైతులందరూ నష్టపోయారని కేవీఆర్ పురం గ్రామ రైతులు కంపెనీ శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకున్నారు. వాతావరణ పరిస్థితులు కారణంగా కొన్ని ఇబ్బందులు పడిన కారణంగా మామిడి కాయలు దెబ్బతిన్న మాట వాస్తవమేనని తెలియపరచారు. పంట సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకుని మామిడి పంట నాణ్యతగా ఉంటే జ్యూస్ ఫ్యాక్టరీలతో సంబంధం లేకుండా బయట కూడా ఎక్స్‌పోర్టు చేసే విధంగా మామిడి కాయలు ఉంటాయని రేటు బాగా పలుకుతుందని విషయాన్ని శాస్త్రవేత్తలు తెలియజేశారు. కార్యక్రమంలో కోరమాండల్ గ్రోమోర్ సిబ్బంది, శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లోని విద్యార్థులను తన పిల్లలాగా భావించాలి

పుత్తూరురూరల్, జూలై 12 ప్రభాతవార్త:

ఒక దశాబ్ద కాలం పాఠశాలల్లోని విద్యార్థులను తన పిల్లల లాగా భావించి విద్యా బుద్ధులను నేర్పించిన పి.గీత ఆదర్శవంతులైన ఉపాధ్యాయురాలు అని ప్రధానోపాధ్యాయురాలు గీతాదేవి కొనియాడారు. మండలంలోని కేబీఆర్ పురం పాఠశాలలో పని చేస్తూ ఇటీవల బదిలీపై నందిమంగళం వెళ్లిన ఉపాధ్యాయురాలు పి.గీత సందర్భంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఆమె బదిలీపై నందిమంగళంకు వెళ్లిన పి.గీత సహోపాధ్యాయురాలుగా ఆమె సహకారం మరువలేనిదని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయురాలు పి.గీతని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.గీతాదేవి స్వర్ణలత, సుమతి, ఉమాదేవి, ప్రమీల, పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. సమావేశంలో పాఠశాల కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీల వితరణ

పుత్తూరురూరల్, జూలై 12 ప్రభాతవార్త: పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని చెర్లోపల్లి దళితవాడ అంగన్‌వాడీ కేంద్రానికి అదే గ్రామానికి చెందిన దాతలు బుధవారం కుర్చీలు, కుక్కర్లు, ఆయిల్ బాక్సులు, సెట్ బాక్సులు వితరణ చేశారు. ఈ సందర్భంగా దాతలు హరిశ్రీ, భార్గవి, చిత్ర మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మంచి పౌష్టికాహారం అందించాలని పిల్లలకు అవసరమైన వస్తువులను అంగన్‌వాడీ కేంద్రానికి అందించడం తమకెంతోసంతృప్తినిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో మహిళా పోలీసు శాంతి, అంగన్‌వాడీ కార్యకర్త ఉదయగిరి విజయకుమారి, సహాయకురాలు నాగమణి, ఆశ కార్యకర్త మాధవి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ రమేష్ సేవలు అపూర్వం

సత్యవేడు, జూలై 12 ప్రభాతవార్త:

సత్యవేడు ప్రభుత్వ ఆస్పత్రి వైద్యాధికారిగా డాక్టర్ రమేష్ అందించిన సేవలు అపూర్వమైనదని పలువురు వక్తలు పేర్కొన్నారు. బుధవారం సత్యవేడు ఆస్పత్రిలో డాక్టర్ రమేష్‌కు ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. సుమారు 15సంవత్సరాలుగా సత్యవేడు ఆస్పత్రిలో వైద్య సేవలు అందించిన ఆయన సూళ్ళూరుపేటకు బదిలి అయ్యారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఆస్పత్రి కమిటీ సభ్యులు, స్థానికులు, వైసిపి నాయకులు డాక్టర్ రమేష్ సేవలును ప్రశంసించారు. డాక్టర్ రమేష్ కరోనా విపత్కర పరిస్థితుల్లోనూ పేద ప్రజల కోసం సేవలందించారని ఆస్పత్రి అభివృద్ధికి, వసతుల మెరుగుకు తోడ్పాటు అందించడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. ఈకార్యక్రమంలో స్థానికులు, ఆస్పత్రి సిబ్బంది, పలువురు నాయకులు, డాక్టర్ రమేస్‌ను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఆస్పత్రి ప్రస్తుత ప్రధాన వైద్యాధికారి సురేష్, వైద్యులు విద్యాసాగర్, చంద్రన్, దక్షిణామూర్తి, యంఈఓ రవి, అస్పత్రి కమిటీ సభ్యులు గోవింద స్వామి, చిన్నబ్బ, టెంకాయల కృష్ణయ్య, సీనియర్ జర్నలిస్ట్ మెయ్యప్పన్ పాల్గొన్నారు.

## వైభవంగా తొండవాడ గంగ జాతర

అమ్మవారికి పులివర్తి సుధారెడ్డి సారె

చంద్రగిరి, జూలై 12 ప్రభాతవార్త:

తొండవాడ నడివీధి గంగమ్మ జాతర వేడుకలు మంగళవారం రాత్రి నుండి బుధవారం వేకువజాము వరకు అ ంగరంగ వైభవంగా నిర్వహించారు. జాతర వేడుకలను పురస్కరించుకుని టిడిపి నాయకుల ప్రత్యేక ఆహ్వాన ం మేరకు టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి పులివర్తి నాని సతీమణి టిడిపి నాయకురాలు పులివర్తి సుధారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న ఆ మేరకు టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ తపసి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకుడు పులికంటి మోహన్ రెడ్డి ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో పార్టీ నాయకుడు జగన్‌మోహన్ నాయుడు ఆమెను దుశ్శాలువతో స్వాగతించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మొక్కల కుమార్‌రాజారెడ్డి, గిరిధర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఉమాపతి రెడ్డి, తపసి శ్రీదర్ రెడ్డి, తపసి సుకన్య, పులికంటి తేజోవతి, బాలాయాదవ్, జయబాబు, మధురెడ్డి, మనోజ్‌కుమార్‌రెడ్డి, శానంబట్ల తులసిరెడ్డి, కె.శంకర్ యాదవ్, మణికంఠయాదవ్, బాలకిషోర్, చేరుకూరి శేఖర్, కిరణ్‌బాబు, ప్రకాష్‌బాబు, శ్రీదర్ రెడ్డి, జగన్నాధం ఆచ్చారి, పి.తులసీరామ్, మణి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలకు ఎంఈఓ ప్రోత్సాహం

తల్లిదండ్రులకు ప్రత్యేక అవగాహన

చంద్రగిరి, జూలై 12 ప్రభాతవార్త:

బడిఈడు పిల్లలకు ఎంఈఓ శ్రీవరం లలితకుమారి ప్రోత్సాహం అందించారు. స్థానిక చర్చివీధిలో బుధవారం బడిమానేసిన బడిఈడు పిల్లలను పది ఫెయిల్ అయిన విద్యార్థి, 9వ తరగతి మధ్యలో బడిమానేసిన విద్యార్థితో నేరుగా కలసి అవగాహన కల్పించారు. ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను వివరించి తిరిగి బడిలో చేరాలని కోరారు. ఈ క్రమంలో విద్యార్థులను చేరదీసి వారిలో ప్రేరణ నింపుతూ రూ.500/-లు తల్లిదండ్రులకు అందజేసి నూతన దుస్తులు కొనుగోలు చేసి పాఠశాలకు పంపమని కోరారు. అక్కడి నుండి మల్లయ్యపల్లిలో పాఠశాలకు తరచూ గైర్హాజరవుతున్న విద్యార్థుల సమాచారం తీసుకుని వారి తల్లిదండ్రుల వద్దకు వెళ్ళి పిల్లలను పాఠశాలకు పంపడం వలన కలిగే ప్రయోజనాలను వివరించి బడికి సక్రమంగా హాజయ్యే విధంగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 భాస్కర్ బాబు, ఉపాధ్యాయులు, సిఆర్పీలు, పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై ఇంటింటా ప్రచారం

శ్రీకాళహస్తి,జూలై 12 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు సంబంధించి శ్రీకాళహస్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు గరికపాటి రమేష్‌బాబు సారధ్యంలో బుధవారం ఇంటింటా ప్రచారానికి శ్రీకారం చుట్టారు. కేంద్ర కమిటి ఆదేశాలతో బిజెపి కార్యకర్తలు ప్రచారాన్ని చేపట్టారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఇంటింటా ప్రధాన మంత్రి 9ఏళ్ళ నరేంద్ర మోదీ సుపరిపాలన,పేదలకు అందిస్తున్న పథకాలకు సంబంధించి ప్రచారాన్ని రాష్ట్ర మీడియా ప్రతినిధి,శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కోలా ఆనంద్‌కుమార్ రూపొందించిన కార్యక్రమాలను చేపట్టారు.పట్టణంలోని నిరుపేదలు నివాసముంటున్న బి.పి.అగ్రహారంలోని పలువురు వ్యాపారస్థులు,మేధావులు సంఘసంస్కర్తలను కలసి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని గురించి నరేంద్రమోదీ విప్లవాత్మక నిర్ణయాలను వివరిస్తున్నారు. ఈ ప్రచారంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కండ్రిగ ఉమ,అధ్యక్షులు గరికపాటి రమేష్‌బాబు,జిల్లా ఉపాధ్యక్షులు చంద్రప్ప, ఉమాసింగ్,కొండేటి గోపాల్,వాసుయాదవ్,పుణ్యం డిల్లికుమార్‌లు ప్రచారంలో పాల్గొంటున్నారు.

# తిరుపతి డివిజన్

## మా అబ్బాయి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆదరించి....గెలిపించండి

-గడప గడపకు ఆత్మీయ పలకరింపులో చెవిరెడ్డి లక్ష్మీ

తిరుపతిరూరల్, జూలై12 ప్రభాతవార్త:

2024 సార్వత్రిక ఎన్నికలలో చంద్రగిరి వైకాపా ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గెలిపించాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ కోరారు. గడప గడపలో ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని బుధవారం తిరుమలనగర్, శేషాచల నగర్ నుండి చెవిరెడ్డి లక్ష్మీ ప్రారంభించారు. ముందుగా వినాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసారు. ప్రతి గడపలో ఆత్మీయతను పంచుతూ స్థానిక సమస్యలను సావధానంగా వింటూ ముందుకు సాగారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని మీ బిడ్డగా ఆదరించి...ఎమ్మెల్యేగా గెలిపించాలని విన్నవించారు. రాష్ట్రంలోనే చంద్రగిరి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుటకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. కోట్లాది రుపాయాలతో నియోజకవర్గంలోని ఆయా పంచాయతీలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు చిలమంద మునికృష్ణ, శివశంకర్‌రాజు, డివిజన్ అధ్యక్షుడు ప్రళయకావేరి నారాయణరెడ్డి, చిలమంద హరికృష్ణ, ఉమాపతి, సుధాయాదవ్, రమేష్ మొదలయార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

-ఎస్వీ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి

తిరుపతిరూరల్, జూలై12 ప్రభాతవార్త:

వ్యవసాయ రంగంలో ఉన్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వ్యవసాయ కళాశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీవేంకటేశ్వర వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.ప్రభాకర్‌రెడ్డి సూచించారు. ఎస్వీ వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అగ్రి బిజినెస్ మెనెజ్మెంట్, వివిధ విభాగాలకు చెందిన ముగ్గురు విద్యార్థులకు ప్రముఖ ఆహార ఉత్పత్తుల సంస్థ ఐటిసిలో ఉద్యోగాలు సాధించడంతో డీన్ హర్షం వెల్లబుచ్చి, అభినందించారు. ఏడాదికి 7లక్షల వేతనంతో ఐటిసిలో ఉద్యోగాలకు ఎంపికైన బి.వెంకట దత్తమ్మ, రిషి, దశరథ రామిరెడ్డిలను కళాశాల అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అగ్రి బిజినెస్ మెనెజ్మెంట్ అధిపతి, ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ పి.వి. సత్యగోపాల్, పూర్వపు ప్లేస్మెంట్ అధికారిణి డాక్టర్ రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## 15న రాక్ మెన్ ఇండస్ట్రీలో పురుష అభ్యర్థులు దరఖాస్తుకు ఆహ్వానం

తిరుపతి క్రీడ, జులై 12, ప్రభాతవార్త

డిఆర్‌డిఏ, సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ప్రైస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పేడులోని రాక్ మెన్ ఇండస్ట్రీ నందు ఇంజనీరింగ్ టెక్నిషియన్స్ ఖాళీల కొరకు ఏదైనా బిటెక్, డిప్లోమా పూర్తి చేసిన పురుష అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు డిఆ

# జగనన్న సురక్ష తో ప్రజల వద్దకే పాలన

-అభివృద్ధికి చిరునామాగా చంద్రగిరి
-చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి
-ప్రజల కోసమే ప్రభుత్వం వినూత్న ఆలోచన
-తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ బాలాజీ

తిరుపతిరూరల్, జూలై12 ప్రభాతవార్త: ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన దిశగా జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తిరుపతిరూరల్ మండలాధ్యక్షుడు, చంద్రగిరి వైకాపా అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. బుధవారం తిరుపతిరూరల్ మండల పరిధిలోని యోగిమల్లవరం, సి.గొల్లపల్లి పంచాయతీలలో "జగనన్న సురక్ష" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ డి.కె.బాలాజీ ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రసంగించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం వినూత్న ఆలోచనలు చేస్తోందన్నారు. గతంలో ప్రజలు కార్యాలయాలు చుట్టూ తిరగాల్సి వచ్చేదని, కానీ నేడు వాలంటీర్ ప్రతి ఇంటికి వచ్చి ప్రతి కుటుంబానికి అవసరమైన దరఖాస్తులు చేయించి, సర్టిఫికేట్స్ జారీకి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. తిరుపతిరూరల్ మండలా ధ్యక్షుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ సి.యం. జగన్ పాలనలో ప్రజలకు ఉచితంగా మెరుగైన విద్య, వైద్యంతో మెండుగా ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. వివిధ పథకాల అమలుతో బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపారని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రతి పంచాయతీకి రూ.1కోటికి పైగా నిధులు వెచ్చించామన్నారు.

ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అంకిత భావంతో ప్రజలకు సేవ చేస్తున్నాడని తెలిపారు. గత ప్రభుత్వ హయంలో సర్టిఫికేట్స్ కావాలంటే జన్మభూమి కమిటీలకు ఎంతో కొంత ముట్ట చెప్పాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. నేడు ప్రజలకు పైసా ఖర్చు లేకుండా సర్టిఫికేట్స్‌ను అందజేసి, పారదర్శకంగా వైకాపా ప్రభుత్వం నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సి.గొల్లపల్లి సర్పంచ్ రవిరెడ్డి, ఉప మండలాధ్యక్షులు విడుదల మాధవరెడ్డి, యశోధ, ఎంపిడిఓ వెంకట నారాయణ, తహశీల్దార్ టివి.సుబ్రమణ్యం, పైడిపల్లి సర్పంచ్ విష్ణుస్పందన తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల చెంతకు టిటిడి బ్యాంకు మరిన్ని సేవలు

-రుణంమంజూరు రూ.8లక్షలకు పెంపు -అకాలమృతిచెందితే రూ.3లక్షలు బీమా -చీర్లకిరణ్

తిరుపతి,జులై 12ప్రభాతవార్త: టిటిడి ఉద్యోగుల కోసం ,ఉద్యోగులతో నడుపబడుతున్న ఎంప్లాయిస్ బ్యాంకుసేవలను ఉద్యోగులు ఆనందించేలా అందించడానికి సిద్ధమయ్యామని అధ్యక్షుడు చీర్లకిరణ్ తెలిపారు. ఇప్పటివరకు బ్యాంకు చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో 84సంవత్సరాలలో సాహసోపేతంగా నిర్ణయాలు తీసుకున్నామన్నారు. ఉద్యోగులకు రుణం మంజూరు 7లక్షల రూపాయల నుండి 8లక్షలు రూపాయలకు పెంచారు. రుణం తీసుకున్న ఉద్యోగి ఏదేని కారణాలతో మృతి చెందితే 3లక్షల రూపాయలు బీమా వర్తింపుజేస్తామన్నారు. ఉద్యోగుల పిల్లలు ఉత్తమ మార్కులు సాధించిన వారికి బ్యాంకు ద్వారా 10గ్రాముల వెండి డాలర్, సొసైటీ జ్ఞాపిక,సర్టిఫికెట్ ప్రదానం చేయబడుతుందని తెలియజేసేందుకు ఆనందంగా ఉందని అధ్యక్షుడు చీర్లకిరణ్ తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన చండికాపరమేశ్వరి కుంభాభిషేక పూజలు

తొట్టంబేడు, జూలై 12 ప్రభాతవార్త : మండలంలోని నెల్లిమానుకండ్రిగ గ్రామంలో నూతనంగా నిర్మించిన చండికా పరమేశ్వరి సమేత శ్రీచక్రేశ్వరస్వామి మరియు ధ్వజస్తంభ ప్రతిష్ట మహాకుంభాభిషేక కార్యక్రమాలు బుధవారం నుంచి వైభవంగా ప్రారంభమయ్యాయి. బుధవారం సాయంత్రం గణపతి పూజ, పుణ్యాహవచనం, మృత్సం గ్రహణం, వాస్తుమండలారాధన, వాస్తుపూజ, వాస్తుహోమం, రక్షోఘ్న హోమం ప్రవేశబలి కార్యక్రమాలను నిర్వహించారు. 13వ తేదీన గురువారం గణపతిపూజ, పుణ్యాహ వచనం, గోపూజ రక్షాబంధనం, ఋత్విగ్వరుణం, అంకురారోపణ, ప్రతిష్టాసంకల్పం, యాగమండప దేవాతాహ్వానం, కలశస్థాపన, అగ్నిమథనము, అగ్ని ప్రతిష్ట, మూలమంత్ర హోమం, అర్చన, నైవేద్యం, హారతి, మంత్రపుష్పం కార్యక్రమాలు సాయంత్రం వేదపారాయణం, దీక్షాహోమం, మూలమంత్రజపం, హోమం, అర్చన, హారతి, మంత్రపుష్పం, వేదస్వస్తి, 16న ఆదివారం ఆరుద్రా నక్షత్రయుక్త, కన్యాలగ్న మందు ఉదయం 10.30ని.లకు పైగా 12గం.లోపు శ్రీచండికా పరమేశ్వరి సమేత శ్రీచక్రేశ్వరస్వామి వారి ప్రతిష్ట అష్టబంధనం మహాకుంభాభిషేకం జగద్గురు శ్రీ హంపీ విరూపాక్ష విద్యారణ్య మహా సంస్థాన పీఠాధిపతులు శ్రీవిద్యారణ్యభారతీ స్వామి ఆశీస్సులతో నిర్వహిస్తున్నామని శ్రీ చండికాంబికా పీఠం ట్రస్టు వ్యవస్థాపకులు సింగరాజు ప్రకాశం శాస్త్రి, మీనాక్షి, మరియు కుటుంబసభ్యులు, నెలటూరిచెంచయ్య, శైలజ, మరియు నెల్లిమానుకండ్రిగ గ్రామస్తులు పాల్గొంటున్నారు.

## 20రోజుల హుండీ ఆదాయం రూ.1.32కోట్లు

శ్రీకాళహస్తి,జూలై 12 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరుని హుండీ ఆదాయం ఏ నెల కా నెల పెరుగుతుంది.ఈ నేపథ్యంలో 20 రోజుల పాటు భక్తులు స్వామి అమ్మవార్లకు హుండీల్లో సమర్పించిన కానుకలను బుధవారం ఆలయ ఇఓ కె వి సాగర్‌బాబు పర్యవేక్షణలో లెక్కించారు.ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద హుండీల లెక్కింపు ప్రారంభించారు.ఈ లెక్కింపుల్లో నగదు రూ.1కోటి 32లక్షల 84వేల 088 లు వచ్చింది. అలాగే బంగారు 000.058.500 గ్రాములు వచ్చింది. వెండి నాగపడగల రూపంలో 434కిలోల170 గ్రాములు వచ్చింది. విదేశీ నగదు యుయస్ఐ కరెన్సి 62 మలేషియా నోట్లు 15 సింగపూర్ కరెన్సి 9 ఇతర కరెన్సి నోట్లు 14 వచ్చాయి. 20రోజులకు గాను ఆదాయాలు గణనీయంగా వచ్చాయని ఇఓ సాగర్‌బాబు తెలిపారు.ఈ లెక్కింపులను ఉదయం ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సమీక్షించారు.లెక్కింపుల్లో ఇఓ తో పాటు డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, ఎసి మల్లికార్జున్ ప్రసాద్ వారి సిబ్బందితో పాటు ఆలయ రెగ్యూలర్ సిబ్బంది హాజరయ్యారు.

## నారాలోకేష్‌ను కలసిన ఎస్‌సివి

శ్రీకాళహస్తి,జూలై 12 ప్రభాతవార్త : పొట్టిశ్రీరాములు జిల్లా ఉదయగిరి నియోజకవర్గంలో సాగుతున్న నారాలోకేష్ యువగళం పాదయాత్రకు జనం నుంచి ఊహించని స్పందన వస్తుంది.ఈ నేపథ్యంలో బుధవారం శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్‌సివి నాయుడు, సత్రవాడ మునిరామయ్యలు ఎర్రపాలెం క్రాస్ వద్ద మధ్యాహ్నం భోజన విరామ సమయంలో కలిసారు.ఈ సందర్భంగా నారాలోకేష్ ఎస్‌సివి నాయుడు రాకతో పార్టీ బలోపేతం కావాలని మూడు నియోజకవర్గాల్లో పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుటకు కృషి చేయాలని పిలుపు నిచ్చినట్లు సమాచారం.శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పార్టీ జెండా ఎగురాలని నారాలోకేష్ నాయకులకు సూచించారు. వారితో పాటు మల్లికార్జున్ నాయుడు,నాగభూషణం యాదవ్, సత్రవాడ ప్రవీణ్,ఎస్‌సివి దిలీప్‌లు నారాలోకేష్‌ను కలసిన వారిలో ఉన్నారు.

## అంకాలమ్మకు బంగారుమాంగల్యం బహూకరణ

శ్రీకాళహస్తి,జూలై 12 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి పాత వరదయ్యపాళెం రోడ్డులో వెలసిన అంకాళమ్మ గ్రామ దేవతకు అమ్మవారికి ఓ భక్తురాలు బంగారు మాంగల్యంను బుదవారం బహూకరించారు. అంకా ళమ్మ అలయం రోజు రోజుకు అభివృద్ధి చెందుతుంది. ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది. శ్రీకాళ హస్తి వాస్తవ్యులు సింధేశ్యామల బాబు, సింధేలక్ష్మీనరసింహారావు దంపతులు వారి కుమార్తె గుమ్మలపు వినీతశ్రీ, గుమ్మలపు యశ్వంత్ దంపతులు అమ్మవారికి బంగారు మాంగల్యంను విరాళంగా అందజేసారు. సుమారు రూ.12వేల విలువ గల మాంగల్యంను అందజేసారు.

## కేంద్ర మంత్రి నితిన్ గట్కరికి స్వాగతం పలికిన గుండాల



తిరుచానూరు, జులై 12 ప్రభాతవార్త : కేంద్ర మంత్రి నితిన్ గట్కరి తిరుపతికి విచ్చేసిన సందర్భంగా స్థానిక తాజ్ హోటల్ వద్ద బిజేపి జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపినాథ్ రెడ్డి ఆయనకు శాలువ కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ఆయన వెంట ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ అక్కిపల్లి మునికృష్ణ యాదవ్, బిజేపి తూర్పు మండల ఉపాధ్యక్షుడు తొండమనాటి సుబ్రమణ్యం రెడ్డి, బిజేపి చంద్రగిరి అసెంబ్లీ ఇన్చార్జి మేడసాని పురుషోత్తం నాయుడు ఉన్నారు.

## దొంగ ఓటర్లకు కేంద్రంగా తిరుపతిని మార్చేశారు : టిడిపి నేత సుగుణమ్మ



తిరుపతి,జులై 12ప్రభాతవార్త: ఎంతో పేరున్న తిరుపతిని దొంగ ఓటర్లకు కేంద్రంగా మార్చేశారని, ఇదీ ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల రీషోలింగ్‌లో వెలుగుచూసిందని టిడిపి ఇన్‌ఛార్జి సుగుణమ్మ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో దొంగ ఓటర్ల వ్యవహారంపై కేంద్రం ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. తిరుపతిలో దొంగ ఓటర్లను సృష్టించింది ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, ఉపమేయర్ భూమన అభినయ్‌రెడ్డి అని ఆరోపించారు. గతంలో తిరుపతిలో జరిగిన ఉప ఎన్నికలను అపహాస్యం చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ దొంగ ఓట్లతో గెలవాలని చూస్తున్నారని ఆమె మండిపడ్డారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె విజ్ఞప్తి చేశారు. 14న తిరుపతిలో భవిష్యత్తుకు బరోసా యాత్రను నిర్వహిస్తున్నామన్నారు. బుధవారం ఉదయం ఆమె మీడియాసమావేశం నిర్వహించి మాట్లాడారు.

# బడిఈడు పిల్లలను తల్లిదండ్రులు విధిగాబడుల్లో చేర్చాలి : జిల్లా కలెక్టర్

పెద్దపంజాణి జూలై12 ప్రభాతవార్త : రాష్ట్రప్రభుత్వం విద్యారంగంలో సమూలసంస్కరణలు చేపట్టిందని ఉపాధ్యాయులుకూడా పాఠశాలల్లో విద్యాప్రమాణాలుపెంపుపై ప్రత్యేకచొరవ చూపాలని జిల్లాకలెక్టర్ సగిలి షన్మోహన్ ఆదేశించారు.బుధవారం మండలంలోని శంకర్రాయలపేట, అమ్మరాజుపల్లి, బసవరాజు కండ్రిగ,రాయలపేట గ్రామాల్లో జెడ్పీచైర్మన్ జి.శ్రీనివాసులు(వాసు)తో కలిసి జిల్లాకలెక్టర్ పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 5నుంచి16ఏళ్ళలోపు వయసుఉన్న బడిఈడు పిల్లలను తల్లి తండ్రులు విధిగాబడుల్లో చేర్చాలని సూచించారు.పదోతరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రతిసబ్జెక్టుపై పూర్తిఅవగాహనపెంచేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆదేశిం చారు. విద్యాప్రమాణాలు మరింత మెరుగు పరిచేలా ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ గతఏడాది పదోతరగతిలో 22మందికి 21మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు.అంతకుముందు అదేపాఠశాలో జరుగుతున్న రెండవవిడత నాడు-నేడు పనులను పరిశీలించారు.పనులు నెమ్మదిగా ఉండటంతో వారంలోపు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.అంతకుముందు శంకర్రాయలపేట గ్రామ సచివాలయంలో జిల్లాకలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా పెన్షన్, అమ్మఒడి, హౌసింగ్,ఇన్‌పుట్‌సబ్సిడి పథకాలతో లబ్దిపొందుతున్న లబ్దిదారుల వివరాలను అడిగితెలుసుకున్నారు.సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులోఉంటూ అర్హతకలిగినవారికి ప్రభుత్వపథకాలు తప్పకఅందేలా కృషిచేయాలని ఆదేశించారు.అనంతరం కోగిలేరు పంచాయతీ బసవ రాజుకండ్రిగ జగనన్న హౌసింగ్‌కాలనీని పరిశీలించారు.కాలనీలో 28ఇండ్లు మంజూరుకాగా 7ఇండ్లు మాత్రమే పూర్తినిర్మాణం చేసుకోగా మిగతా 21ఇళ్ళని సైతం త్వరగాపూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంచాలని జిల్లాకలెక్టర్ ఆదేశించారు.మంజూరైన ఇండ్లు నిర్మించుకోకపోతే ఎలాఅంటూ ప్రశ్నించారు.అదే క్రమంలో రాయలపేట పిహెచ్‌సిని కలెక్టర్ పరిశీలించారు.ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందులుగురించి అడిగితెలుసుకున్నారు వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎన్.రెడ్డెప్ప, ఎంపిడిఓ భాస్కర్,తహశీల్దార్ లోకేశ్వర్‌రావు,వివిధశాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లాలోని జాతీయ రహదారులను అభివృద్ధి చేయండి

- కేంద్ర మంత్రి గడ్కరీకి, రాష్ట్ర మంత్రి రోజా వినతి

పుత్తూరు, జూలై12 ప్రభాతవార్త: దేశంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు నిలయమై, పర్యాటక కేంద్రంగా పేరొందిన తిరుపతి జిల్లాలోని జాతీయ రహదారులను అభివృద్ధి చేయాలని రాష్ట్ర మంత్రి రోజా కేంద్ర మంత్రి గడ్కరీకి వినతి పత్రం అందజేశారు. బుధవారం జిల్లా పర్యటకు విచ్చేసి కేంద్రని మర్యాదపూర్వక కలిసి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నగరి నియోజకవర్గంలో పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా జాతీయ రహదారులను విస్తరించాలని వివరించారు. తిరుపతి జిల్లాలోని పుణ్యక్షేత్రాల సందర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి విచ్చేయు భక్తులకు సౌకర్యవంతంగా జాతీయ రహదారులు వుండాలన్నారు. అదే కాకుండా ఇటు చెన్నై, అటు బెంగళూరు లాంటి మహానగరాలకు తిరుపతి జిల్లాను అనుసందానం జరగాలంటే జాతీయ రహదారుల విస్తరణతోనే సాధ్యం అని తెలిపారు. తిరుపతి-తిరుత్తణి-చెన్నై మార్గంలోని ఎన్‌హెచ్ 205 రహదాఇని అభివృద్ధి చేయడంతో పాటు పలు మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ప్రస్తుతం రెండు లైన్లుగా వున్న పుత్తూరు-తిరుత్తణి మార్గాన్ని నాలుగు లైన్లుగా అభివృద్ధి చేయాలన్నారు. ఈ మార్గంలో డివైడర్ మధ్యలో మొక్కలను నాటాలని, బటర్‌ఫ్లై లైట్లను ఏర్పాటు చేయాలని వివరించారు. ఎన్‌హెచ్71లో రేణిగుంట-నాయుడుపేట మధ్య ప్రయాదాలను అరికట్టేందుకు సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. నగరి నియోజకవర్గం పరిధిలోని జాతీయ రహదారికి సంబంధించిన ఆఫీస్ తమిళనాడు పరిధిలో వుండడం వల్ల టోల్‌గేట్లకు సంబంధించిన సమస్యలను పరిష్కారంలో అక్కడి అధికారులు సకాలంలో, సక్రమంగా స్పందించడం లేదన్నారు. అందువల్ల ఈ ఆంధ్రప్రదేశ్ పరధిలోని టోల్ ప్లాజాలు రాష్ట్ర ఎన్‌హెచ్ విభాగం పరిధిలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి రోజా తెలిపారు.

## తిరునాళ్లలో గొడవ -రామాపురం గ్రామస్థుల ఆందోళన

తడ, జూలై 12 ప్రభాతవార్త : తడ మండలం రామాపురం పంచాయతీ పరిధిలోని రెండు గ్రామాల మధ్య గత మూడురోజులుగా గొడవలు ముదిరాయి. వెంకటాద్రిపాలెంలో నూతనంగా నిర్మించిన ఒక ఆలయం తిరునాళ్ల సందర్భంగా ఆ గ్రామానికి, పంచాయతీ కేంద్రమైన రామాపురం గ్రామానికి వివాదం చోటుచేసుకుంది. ఇద్దరు యువకుల మధ్య మొదలైన ఘర్షణ రెండు గ్రామాల మీదకు దాడులు చేసుకునే వరకు వెళ్లింది. పోలీసులు జోక్యం చేసుకున్నప్పటికీ మళ్లీ మళ్లీ దాడులు జరగడంతో బుధవారం రామాపురం గ్రామానికి చెందిన మహిళలు, గ్రామస్థులతో పాటు తడ పోలీసుస్టేషన్‌కు చేరుకున్నారు. తమపై పదేపదే దాడులు జరుగుతున్నాయని, పోలీసులు నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## నాయుడుపేట ఆడికృత్తిక మహోత్సవం

నాయుడుపేట, జూలై 12 ప్రభాతవార్త : నాయుడుపేట పట్టణంలోని బ్రాహ్మణవీధిలో ఉన్న శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ కల్యాణ సంతాన షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ఆడికృత్తిక మహోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు చదలవాడ మోహనకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. గణపతి పూజ, 108 వేళాయుధములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.

వార్త ప్రభావం

## వైఎస్సార్ కళ్యాణమస్తు.. షాదీతోఫాలకు లాగిన్ సౌకర్యం

కుప్పం, జూలై 12 ప్రభాతవార్త : కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డు సచివాలయాల్లో వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీతోఫా పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు లాగిన్ సౌకర్యం అందుబాటులో వచ్చింది. ఈనెల 10న 'వార్త'లో వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీతోఫా దరఖాస్తులకై తప్పని అవస్థలు అనే కథనం వెలువడిన విషయం విదితమే. దీనిపై కుప్పం మున్సిపల్ చైర్మన్ డా॥ సుధీర్, కమీషనర్ నరసింహ ప్రసాద్ స్పందించారు. విజయవాడలో ఉన్న టెక్నికల్ బృందంతో చర్చించి అన్ని సచివాలయాలకు లాగిన్, పాస్ వర్డ్ సౌకర్యంను ఏర్పాటుచేయించారు. గురువారం నుంచి అన్ని సచివాలయాల్లో కళ్యాణమస్తు, షాదీతోఫా పథకాలకు లాగిన్ సౌకర్యం అందుబాటులో తెచ్చినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. ఈ పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఎదురుచూస్తున్న లబ్దిదారులు 'వార్త'కు కృతజ్ఞతలు తెలిపారు.

## వాలంటీర్లలకు పవన్ క్షమాపణ చెప్పాలంటూ నిరసన ర్యాలీ - దిష్టిబొమ్మ దగ్ధం



వెదురుకుప్పం, జూలై 12 ప్రభాతవార్త : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గ్రామ వార్డు సచివాలయ వాలంటీర్ల పై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని బుధవారం నిరసన ర్యాలీ నిర్వహించి, కూడలిలో మానవహారం చేపట్టి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయం పరిధిలో 50 ఇండ్లకు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందజేసి సేవ చేస్తుంటే వాలంటీర్లను చూలకన భావంతో మాట్లాడటం తగదన్నారు. వాలంటీర్లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎంపిడివో కార్యాలయం నుంచి కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.కూడలిలో మానవహారం చేపట్టి పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు బస్సులన్నీ 100 శాతం ఫిట్‌మెంట్‌తో ఉండాలి

-డిపో గ్యారేజీ సూపర్‌వైజర్లు,మెకానిక్కులకు ఈడి ఆదేశం

తిరుపతి ప్రెస్‌క్లబ్,జూలై 12 ప్రభాతవార్త: త్వరలో రానున్న తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు తిరుపతి నుండి తిరుమలకు,అలాగే తిరుమల నుండి తిరుపతికి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సుఖవంతమైన ప్రయాణం అందించడానికి ఘాట్ రోడ్ బస్సులను అన్నింటినీ 100 శాతం ఫిట్‌మెంట్‌తో సిద్ధంగా ఉంచాలని ఏపిఎస్‌ఆర్టీసీ కడప జోన్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్(ఈడి) జి.వెంకటేశ్వరరావు 12 ఘాట్ డిపోలకు చెందిన సూపర్‌వైజర్లు,మెకానిక్కులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు బుధవారం స్థానిక జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయంలో అశోక్ లేల్యాండ్ కంపెనీకి చెందిన కస్టమర్ సర్వీస్ మేనేజర్ ఎస్.మహేష్, జెడ్ఎఫ్‌సివిసిఎస్ కంపెనీకి చెందిన సేల్స్ అండ్ సర్వీస్ మేనేజర్ సుమన్,జెడ్ఎఫ్ ఆర్ఎన్ఇ కంపెనీకి చెందిన అసిస్టెంట్ మేనేజర్ సత్య,తిరుపతి జిల్లా డిపిటిఓ జితేంద్రనాథ్‌రెడ్డిల ఆధ్వర్యంలో 12 ఘాట్ డిపోలకు చెందిన సూపర్‌వైజర్లు,మెకానిక్కులు మరియు ఎలక్ట్రీషియన్లకు అశోక్ లేల్యాండ్ బిఎస్-3 అలాగే బిఎస్-4 బస్సులకు సంబంధించిన బ్రేక్ సిస్టంపై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ఈడి మాట్లాడుతూ బ్రేక్ సిస్టంపై ఎటువంటి సందేహాలున్నా సదరు అశోక్ లేల్యాండ్ మరియు బ్రేక్ ఇండియా కంపెనీ సూపర్‌వైజర్ల ద్వారా నివృత్తి చేసుకోవాలని, తద్వారా ప్రయాణీకులకు మెరుగైన,సౌకర్యవంతమైన సేవలను అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిపూనయటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ నరసింహులు,అసిస్టెంట్ ఇంజనీర్ మహేంద్ర, గ్యారేజీ సూపర్‌వైజర్లు, మెకానిక్,ఎలక్ట్రికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి నితిష్ గడ్కరీకి ఘన స్వాగతం

రేణిగుంట, జూలై 12 ప్రభాతవార్త: కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి బుధవారం రేణిగుంట(తిరుపతి) అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. తిరుపతి, రేణిగుంటలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి ప్రత్యేక విమానంలో విమానాశ్రయం చేరుకున్నారు. ఆయనకు రాష్ట్ర రహదారులు భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా, తిరుపతి నగర పాలక మేయర్ శిరీష, తిరుపతి ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, ఆంధ్రప్రదేశ్ రోడ్డు భవనాల శాఖ కార్యదర్శి ప్రద్యుమ్న, తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వరరెడ్డి, జేసీ డి.కె.బాలాజీ, జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసరావు, నగర పాలక కమిషనర్ హరిత, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఎన్‌హెచ్ఏఐఆర్‌వో(విజయవాడ) రాకేష్‌కుమార్ సింగ్, చిత్తూరు పీడీ కార్తీక్, శ్రీకాళహస్తి ఆర్డీవో రామారావు, బీజేపీ రాష్ట్ర నాయకులు కోలా ఆనంద్ కుమార్, పలువురు బీజేపీ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన రోడ్డు మార్గంలో ప్రత్యేక భద్రత నడుమ రేణిగుంట మండలం కొత్తపాళెం చేరుకున్నారు. కొత్తగా నిర్మిస్తున్న జాతీయ రహదారి పక్కన ఆజాద్‌కా అమృత మహోత్సవ్‌లో భాగంగా దేశ వ్యాప్తంగా రహదారుల పక్కన మొక్కలు నాటే కార్యక్రమాలకు కేంద్ర మంత్రి ప్రారంభోత్సవంలో భాగంగా మొక్క నాటి శ్రీకారం చుట్టారు. ఆ తరువాత అక్కడ ఏర్పాటు చేసిన వేదికపై రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి దాడి శెట్టిరాజా సమక్షంలో ఎంపీ గురుమూర్తి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి మంత్రికి దశావతారాలతో కూడిన శ్రీవారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమాలను ముగించుకుని రోడ్డు మార్గంలో కేంద్రమంత్రి తిరుపతి బయలుదేరి వెళ్లారు.